ఐఐసీ అవగాహన ఒప్పందం

విశాఖఎడ్యుకేషన్, జనవరి16(ప్రభన్యూస్)ః

హ్యూస్టన్ విశ్వవిద్యాలయంతో ఐ.ఐ.పీ.ఈ అవగాహన ఒప్పందం జరిగింది. విశాఖపట్నం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ అమెరికాలోని హ్యూస్టన్ విశ్వవిద్యాలయంతో జరిగిన ఒప్పం దంలో సహజవాయు మంత్రిత్వశాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సమక్షంలో ఐఐపీఈ డైరెక్టర్ ఆచార్య శానివాహన్ హ్యూస్టన్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ రేణుఖటోర్ రెండు సంస్థల నుంచి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సంస్థలు విద్యా కార్యక్రమాలలో పరస్పర సహకారానికి దోహదం చేస్తాయి.

ఘనంగా దయాల్ పరస

పెదగంట్యాడ, జనవరి 16, ప్రభన్యూస్...

జీవీఎంసీ పరిధి పెదగంట్యాడ జంక్షన్లో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కీర్తిశే తిప్పల దయాల్ రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని దయాల్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్నపాలెం గ్రామానికి తొలి సర్పంచ్ గా పనిచేసి మరియు రాజకీయం లో కీలక బాధ్యతలు వహించి నిర్వాసితులకు అండదండగా ఉంటూ మచ్చలేని నాయకుడిగా పేరు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ప్రతియేటా కనుమ పండుగరోజు దయాల్ వర్ధంతిని పురస్కరించుకొని పెదగంట్యాడ ప్రాంతంలో పరసను నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పీవీ సురేష్, తిప్పల వంశి రెడ్డి, ఉరుకూటి చందు, ఇమ్రాన్, మార్పుడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, జి సత్యారావు, జి మహేశ్వర్ రెడ్డి ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ముద్దపుదామోదార్, బోండా గోవిందరాజులు, తిప్పల అప్పలస్వామి, ఎన్నేటి రమణ, జి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌరీపతి దంపతులకు సత్కారం

ఉక్కునగరం, జనవరి 16(ప్రభన్యూస్): సేవ సాహితీసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్వహించిన గోదావరి నదిలో 60 కిలోమీటర్లు కార్యక్రమంలో రాజమహేంద్రవరం నుండి పేరంటాలపల్లి లాంచీలో వరకు ప్రయాణం సాగిస్తూ అత్యంత ఆహ్లాదంగా గోదావరి లాహిరి అనే కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 60 మంది కవులు పాల్గొన్నారు. విశాఖపట్టణం ,గోపాలపట్నం ప్రాంతానికి చెందిన కె వి యస్ గౌరీపతి శా (వీరవతి) పాపికొండలు-భావి సంపద అనే కవితాగానం చేసి ప్రశంసలు పొందారు.అనంతరం ప్రముఖ కవి ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి, విశ్రాంత అడిషనల్ డైరక్టర్ టూరిజం డిపార్ట్మెంట్ , ప్రముఖ కథారచయిత చిల్లరభవానీదేవి చేతులమీదుగా గౌరీపతిశా దంపతులను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమానికి సమన్వయ కర్తగా గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు.

కాంగ్రెస్ బలోపేతం

విశాఖ పట్నం, జనవరి16(ప్రభ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ నూతనం అధ్యక్షురాలుగా నిర్మించబడ్డ వైఎస్ షర్మిల సారధ్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ అన్నారు. పార్టీ నూతన అధ్యక్షురాలిగా నియమింపబడిన వైఎస్ షర్మిల కు గుత్తుల శ్రీనివాస్ ఆహ్వానం పలుకుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ క మిటీలో స్పెషల్ ఇన్వైటీగా ఉన్న గిడుగు రుద్రరాజు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోనియా, రాహుల్ సారధ్యంలో షర్మిల నాయకత్వంలో వై నాట్ కాంగ్రెస్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదంతో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాన్ని తలపించే విధంగా కాంగ్రెస్ పార్టీని ఏపీ లో బలోపేతానికి తమ కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

అయెధ్య రామ మందిరం నిర్మాణంపై

పాట చిత్రీకరణ

విశాఖపట్టణం,
జనవరి16 (ప్రభ న్యూస్):

అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రారంభం పురస్కరించుకొని యూట్యూబ్ స్టార్ అభిషేక్ హీరోగా శ్రీ ఆరవ్ ప్రొడక్షన్ బ్యానర్లో యూ ట్యూబ్ స్టార్ ప్రొడ్యూసర్ తేడా శ్రీనివాస్ నిర్మాతగా ఇటీవలే శ్రీరాముని కవర్ సాంగ్ షూటింగ్ పూర్తిచేసుకుంటున్న సందర్భంగా కవర్ సాంగ్ విడుదల చేశారు. ఈ మేరకు మంగళవారం పెదవాల్తేరు రామలక్ష్మి అపార్ట్మెంట్ ఎదురుగా అన్నపూర్ణ కాంప్లెక్స్ లో మీడియా సమావేశంలో యూనిట్ సభ్యులు రామ మందిరం సాంగ్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా హీరో అభిషేక్ మాట్లాడుతూ ఐదు నిమిషాల నిడివిగల ఈ యుట్యూబ్ పాట ఆరిలోవ దరి తోట గురువు కృష్ణుని గుడి వద్ద చిత్రీకరణ జరుగుతుందన్నారు. ఇందుకుగాను ఆలయ కమిటీ ఎంతగానోసహకారం అందిస్తుంది అన్నారు.హీరోసోదరుని పాత్రధారి భార్గవ్ మాట్లాడుతూ రాముని పాట చిత్రీకరణ చేస్తున్నామన్నారు. నిర్మాత తేడా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాట తెలుగు, హిందీ భాషల్లో విడుదల అవుతుందన్నారు. తన బ్యానర్ మీద గతంలో కొన్ని హిందీ పాటలు తీసామ అని గుర్తు చేశారు. దసరా వంటి కొన్ని పండుగల సందర్భంగా కొన్ని పాటలు తీశాము అని గుర్తు చేశారు. తాము పూర్వ జన్మ సుకృతంగా భావించి శ్రీరాముడు మీద పాట చిత్రీకరణ చేపట్టాము అని తెలిపారు. ఇప్పటికే ఆడియో సిద్దంగా వుంది అన్నారు. ఈ పాటకుప్రశాంత్ ఏపి ఎస్, సింహాద్రి శ్రీనివాస్ సంగీత దర్శకత్వం వహించారని తెలిపారు. తాము విడుదల చేసే ఈ పాట ప్రజలను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమ మిత్రుడు మధుకర్ రెడ్డి ప్రోత్సాహం మర్చిపోలేనిది అని ప్రత్యేకంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాకుళం రోడ్‌కు ఉత్తమ క్లీన్ స్టేషన్ అవార్డు

విశాఖపట్నం, జనవరి16(ప్రభన్యూస్)ః ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ లో ఉన్న శ్రీకాకుళం రోడ్ స్టేషన్ ఉత్తమ క్లిన్ స్టేషన్ అవార్డు లభించింది. జనవరి 17న జరగనున్న జోనల్ స్థాయిలో 68 వ రైల్వే వీక్ అవార్డ్స్‌లో మేజర్ ఎట్టన్ కేటగిరీలో ఈస్ట్‌కోస్ట్‌రైల్వే లోని వాల్టెర్ డివిజన్ లో ఈ రైల్వే స్టేషన్ 2024 అందుకోనున్నా రు. రోజూ దాదాపు 8500 మంది ప్రయాణీకులు వచ్చే స్టేషన్‌ను నాన్ సబర్బన్ గ్రేడ్ వన్ నుంచి 4కేట గిరీల కింద 2023 కి క్లీన్ లీనెస్ షీల్డ్ కోసం ఉత్తమ స్టేషన్‌గా ఎంపిక చేశారు. ఈ అవార్డు 17 మందికి పైగా హౌస్ కీపింగ్ కన్సర్వెన్సీ సిబ్బందికి స్టేషన్ అధికారులకు భారీ ప్రోత్సాహాన్ని అందించింది. ఈ బృందాన్ని అభినం దిస్తూ డవిజ నల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడు తూ నిత్యం సమా వేశాలు నిర్వహి స్తు న్నామని స్టేషన్ ను నీట్ గా ఉంచిన ందుకు ఈ అవార్డు లభించి ందని, ప్రతి స్టేషన్ లో ప్రయాణీకులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

Avanti Feeds Limited
CIN: L16001AP1993PLC095778
Registered Office: Flat No.103, Ground Floor, R Square, Pandurangapuram, Visakhapatnam – 530003, A.P, India
Corporate Office: G-2, Concorde Apartments, 6-3-658, Somajiguda, Hyderabad – 500082, T.S, India. Tel: 040-23310260/61,
e-mail: investors@avantifeeds.com. Website: www.avantifeeds.com

పోస్టల్ బ్యాలెట్ నోటీస్ మరియు రిమోట్ ఈ-ఓటింగ్ సమాచారం

కంపెనీల చట్టం, 2013 (ది యాక్ట్)లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు వర్తించే ఇతర నిబంధనల ప్రకారం, రెడ్ విత్ కంపెనీల నియమావళి (నిర్వహణ మరియు పరిపాలన), 2014లోని 20 మరియు 22 నియమాలు (ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టబద్ధమైన సవరణ(లు) మరియు / లేదా మరల అమలులో ఉన్నవాటితో సహా), రెడ్ విత్ 25 సెప్టెంబర్ 2023 నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (యం.సి.ఏ.) సాధారణ సర్కులర్ నంబర్ 9/2023 మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు జారీచేయబడిన చట్టాలు, నియమాలు, నిబంధనలు, సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల యొక్క ఏవైనా వర్తించే ఇతర నిబంధనల ప్రకారం కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు నమోదయిన సభ్యులకు మంగళవారం, అనగా 16 జనవరి, 2024న పోస్టల్ బ్యాలెట్ నోటీసులను కంపెనీ పంపించడం పూర్తి అయినదని, శుక్రవారం, అనగా 12 జనవరి, 2024 నాటికి డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) / ఆర్‌టీఏల వద్ద ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న సభ్యులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఈమెయిల్ పంపడం జరిగినది అని, సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో ఈఓటింగ్ ప్రక్రియను నిర్వహించడానికి వి. భాస్కర రావు అండ్ కో, కంపెనీ సెక్రటరీస్ ప్రొప్రైటర్, శ్రీ వి. భాస్కర రావు (మెంబర్‌షిప్ నం. 5939, సి.పి. నం. 4182)ని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లు స్క్రూటినైజర్‌గా నియమించారు.

ఈఓటింగ్ ద్వారా మాత్రమే సభ్యులు తమ సమ్మతిని లేదా అసమ్మతిని తెలియజేయగలరని కోరడమైనది. కంపెనీ వాటాదారులు తమ ఓటు హక్కును ఈఓటింగ్ ప్రక్రియ ద్వారా వినియోగించుకునేందుకు గాను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్ఫర్ ఏజెంట్స్ (ఆర్‌టీఏ) అయిన కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కేఫిన్) వారి సేవలను ఉపయోగించుకోవడం జరిగింది. ఈఓటింగ్‌ని ఏ విధంగా లెక్కగడతారో వివరంగా పోస్టల్ బ్యాలెట్ నోటీసులో తెలియజేయడమైనది.

రిమోట్ ఈ-ఓటింగ్ షెడ్యూల్

a)	సభ్యుల ఓటింగ్‌కు కట్ ఆఫ్ తేది	శుక్రవారం, 12 జనవరి, 2024
b)	రిమోట్ ఈఓటింగ్ ప్రారంభం	గురువారం, 18 జనవరి, 2024 ఉ. గం.9.00నిలకు (ఐ.ఎస్.టి.)
c)	రిమోట్ ఈఓటింగ్ ముగింపు	శుక్రవారం, 16 ఫిబ్రవరి, 2024 సా. గం.5.00నిలకు (ఐ.ఎస్.టి.)

కట్ ఆఫ్ తేది నాటికి కంపెనీ సభ్యులు కానివారు పోస్టల్ బ్యాలెట్ నోటీసును ఒక సమాచారంగా మాత్రమే పరిగణించాలి. కంపెనీ వెబ్‌సైట్ www.avantifeeds.com. బి.ఎస్.ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్లు వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com నందు, కేఫిన్ టెక్నాలజీస్ వారి వెబ్‌సైట్ https://www.kfintech.com/ నందు పోస్టల్ బ్యాలెట్ నోటీసు అందుబాటులో ఉంచబడింది.

ఈమెయిల్ చిరునామాను నమోదు చేసుకోని లేదా అప్‌డేట్ చేసుకోవలసిన కంపెనీ వాటాదారులు ఈ క్రింద తెలిపిన విధానంలో నమోదు లేదా అప్‌డేట్ చేసుకోగలరు.

1. **కంపెనీ షేర్లను భౌతిక రూపంలో కలిగి ఉన్న వారు** కేఫిన్ వారి ఈమెయిల్ చిరునామా einward.ris@kfintech.com కు నమోదు లేదా అప్‌డేటెడ్ వివరాలు పంపగలరు.
2. **ఎలక్ట్రానిక్ పద్ధతిలో కంపెనీ షేర్లు కలిగి ఉన్నవారు** వారి డిపాజిటరీ పార్టిసిపెంట్లను సంప్రదించగలరు.

ఈమెయిల్ చిరునామాను విజయవంతంగా నమోదు చేసుకున్న తర్వాత, ఈఓటింగ్ వివరాలను పంపవలెనని ఆ సభ్యులు కోరిన మీదట ఈ నోటీసు నకలుతో సహా ఈఓటింగ్ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సభ్యులు నమోదు చేసుకున్న ఈమెయిల్ చిరునామాకు పంపబడును.

ఈఓటింగ్ సంబంధించి మీకేమైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఉన్న యెడల 1800 309 4001 అనే టోల్‌ఫ్రీ నంబర నందు కేఫిన్ వారిని సంప్రదించగలరు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా జరిగిన ఈఓటింగ్ ఫలితాలను మంగళవారం, అనగా 20 ఫిబ్రవరి, 2024 తేదిన ప్రకటించబడును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.avantifeeds.com నందు కూడా అందుబాటులో ఉంచబడును.

బోర్డ్ ఆదేశం మేరకు
అవంతి ఫీడ్స్ లిమిటెడ్ కొరకు
సం./
సి. రామచంద్ర రావు
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్
కంపెనీ సెక్రటరీ & సి.ఎఫ్.ఓ

స్థలం : హైదరాబాద్
తేది : 16.01.2024

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్వుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30.01.2024న మ||12.00గం||లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
ఇండోర్	101042514882	అదాడి ఎస్ నాయుడు	తండ్రి అదాడి వెంకట రమణ	39 5 17 2, సెక్టార్ 5, వెస్ట్రన్ కోర్ట్ దగ్గర, మురళీనగర్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆంధ్ర 530007	08-04-2023	79824.00
జాబ్లిహిల్స్	101042516800	దారపురెడ్డి ఎం జెవి	తండ్రి దారపురెడ్డి సత్యనారాయణ	10 6 6 రోహిత్ రెసిడెన్సీ, రెవిన్యూ పార్క్ దగ్గర, విశాలాక్షినగర్.	05-07-2023	46771.71
ఇండోర్	101042515169	కర్రి ఎ కుమార్	కేరాఫ్ కర్రి శశిభూషణ్ రావు	11 19 21 ఫ్లాట్ నెం. జి4, చంద్రా రెసిడెన్సీ, సుజాతనగర్, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్ర 530051	24-04-2023	134891.66
ఇండోర్	101042516782	ముద్దన ఎల్ లత	కేరాఫ్ ముద్దన రాజి	45 38 58 ఎఫ్, జగన్నాధపురం, అక్కయ్యపాల్, ఎన్‌కెఎంఎల్ స్వీట్ షాప్ దగ్గర.	04-07-2023	36311.58
ఇండోర్	101042517967	ముద్దన ఎల్ లత	కేరాఫ్ ముద్దన రాజి	45 38 58 ఎఫ్, జగన్నాధపురం, అక్కయ్యపాల్, ఎన్‌కెఎంఎల్ స్వీట్ షాప్ దగ్గర.	23-09-2023	118150.07
ఇండోర్	101042515836	ఉప్పు వాసుదేవరావు	కేరాఫ్ ఉప్పు గంగారావు	31 8 49 1 అల్లీపురం, బంగారమ్మమెట్ట, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆంధ్ర 530004	19-05-2023	2717457.90
ఇండోర్	101042515777	దాసరి వి రావు	తండ్రి డి కృపావార్యులు	ఎంఐజి 1 బి 9 సెక్టార్ 6 ఎంవివి కాలనీ, విశాఖపట్నం (అర్బన్) ఆంధ్ర 530017	18-04-2023	837683.34
ఇండోర్	101042516735	ప్రేమ కుమార్ కానేటి	కేరాఫ్ కానేటి జోసఫ్	40 52 15 అంబేద్కర్ పార్క్ దగ్గర, తాటిచెట్ల పాలెం, సంజీవయ్య కాలనీ, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆంధ్ర 530008	20-04-2023	23811.68
ఇండోర్	101042517389	ప్రేమ కుమార్ కానేటి	కేరాఫ్ కానేటి జోసఫ్	40 52 15 అంబేద్కర్ పార్క్ దగ్గర, తాటిచెట్ల పాలెం, సంజీవయ్య కాలనీ, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆంధ్ర 530008	18-04-2023	118007.97

వేలం తేది : 30.01.2024న మ||12.00గం||లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, **శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**